www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 11 డిసెంబర్ 2024



ద్రాక్షారామం ఆరోగ్య కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ డి.ఆశ జోన్స్ మంగళవారం పరిశీలించారు. ఆమె మలేరియా వ్యాధి పరీక్షలు నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందు తున్న వైద్య సేవలను ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ ప్రశాంత్‌ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు అధికమవుతున్నాయని వాటికి సంబంధించి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. దీంతోపాటుగా ఇంటింటా వెళ్లి సర్వే నిర్వహించాలన్నారు. జ్వరాలపై ప్రజలను అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యులు ప్రశాంతి, ఎంపిహెచ్ఇఒ రవిశంకర్, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎం.సత్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ మాణిక్యమ్మ ఇతర ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ భారాలతో విలవిల





అసలు కంటే కొసరే ఎక్కువ...

అసలు ఛార్జీ కంటే ప్రభుత్వం వేసే కొసరు ఛార్జీలే(ఎఫ్‌పిపిసిఎ) అదనంగా ఉంటున్నాయి.డిసెంబర్‌లో 79 యూనిట్ల కరెంట్ వాడుకుంటే రూ.540 బిల్లు వచ్చింది. ఇందులో ఎఫ్‌పిపిసిఎ 219, ఎఫ్‌పిపిసిఎ2 ఛార్జి 52 మొత్తంగా అదనంగా రూ.271 చెల్లించాం. బిల్లులో సగం మొత్తం వాడుకున్న కరెంటుకు చెల్లిస్తే మిగిలిన సగం సర్దుబాటు పేరుతో అదనంగా వసూలు చేస్తున్నారు. ఇది అన్యాయం. గత నెల 160 యూనిట్లను వాడుకున్నాము. దీనికి సంబంధించి రూ.723 బిల్లు వచ్చింది. ఇందులో ఎఫ్‌పిపిసిఎ ఛార్జి రూ.27 వేశారు.

- జె.మాణిక్యం, చాగల్లు

- **సర్దుబాటు, ట్రూఅప్ పేరుతో బాదుడు**
- **భారాలు భరించలేమంటున్న ప్రజలు**

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఇందన సర్దుబాటు చార్జీలు, ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై మోపిన విద్యుత్ భారాలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వం అదనపు భారాలు మోపినందుకు ప్రజలు తిరస్కరించగా, కూటమి ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుండడం విస్మయం కలిగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకొస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని వాగ్దానం చేసి, ఇప్పుడు అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. యూనిట్ ఛార్జి పెంచకుండా ఎఫ్‌పిపిసిఎ పేరుతో అదనపు భారం వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ భారాలు మోయలేమంటూ వాపోతున్నారు. జిల్లాలో కొందరు వినియోగదారులు స్పందన ఇది..

పెరిగింది ఒక యూనిట్ ... పెంచిన ఛార్జి రూ.95



ప్రతి నెలా మా ఇంటికి రూ.900 నుంచి రూ.950 మధ్యలోనే విద్యుత్ బిల్లు వచ్చేది,. ఈ నెల గత నెల కంటే రూ.95 అదనంగా కరెంట్ బిల్లు వచ్చింది. గత నెలలో 195 యూనిట్లకు రూ.965 బిల్లు వచ్చింది. ఈనెల 196 యూనిట్లు వాడితే రూ.1060 వచ్చింది. ఒక యూనిట్ అదనంగా కాల్చితే రూ 95 రూపాయలు బిల్లు వేస్తారా అని ప్రశ్నించింది. ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు రూ.81 అదనంగా ఈ నెల బిల్లులో కలిపారని తెలిపింది.

- గండి దుర్గాదేవి, పెద్దాపురం

ఒక బల్బు, ఫ్యానుకు రూ.620 బిల్లు

నా భర్తతో కలిసి చిన్న ఇంటిలో నివాసం ఉంటున్నాను. ఒక బల్బు, ఒక ఫ్యాను మాత్రమే ఉన్నది.ప్రతి నెలా రూ. 200 నుంచి బిల్లు వచ్చేది కాదు. కానీ ఈ నెలలో రూ.620 వచ్చింది. అదనపు చార్జీలు రూ. 88 వచ్చింది.

- కుంచె గంగ, ఈబీసీ కాలనీ, గొల్లప్రోలు



ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలపై నియంత్రణ ఉంటుందని అందరూ భావించాం. కాని నిత్యావసరాలు సరుకులు పెరుగుతూనే ఉన్నాయి. దానికి తోడు విద్యుత్ బారాలు మోపుతున్నారు. మాకు సంబంధం లేకుండా అధిక మొత్తంలో చార్జీలను వసూలు చేస్తున్నారు. ఇది సరికాదు. రూ. 500 లోపు మాత్రమే బిల్లు వచ్చేది. కాని ఈ నెలలో రూ.906 బిల్లు వచ్చింది. ఎఫ్‌పిపిసిఎ రూ.297, ఎఫ్‌పిపిసిఎ రూ.106 వేశారు. మొత్తంగా రూ.403 అదనపు భారం పడింది

- ఐ.రామకృష్ణ, వినియోగదారుడు, పిఠాపురం

రామచంద్రపురంలో జిల్లా కోర్టు ప్రారంభం



రామచంద్రపురంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం కోర్టుల ప్రాంగణంలో మంగళ వారం అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు ప్రారంభమైంది. దీనిని వర్చువల్‌గా హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్ ప్రారంభించారు. వర్చువల్ విధానంలో ఆయన మాట్లాడుతూ రామచంద్రపురంలో అదనపు జిల్లా కోర్టు నెలకొల్పడం సంతోషదాయకమని, కక్షిదారులకు మరింత సౌలభ్యంగా వుంటుందన్నారు. జిల్లా పోర్టుఫోలియో జడ్జి అయినాల జయసూర్య మాట్లాడుతూ భవిష్యత్తులో న్యాయ వాదులందరూ కక్షిదారులకు న్యాయం చేసి కేసులు త్వరతగతిని పూర్తి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ పదేళ్లుగా జిల్లా కోర్టు నెలకొల్పాలని న్యాయవాదులు చేస్తున్న పోరాటానికి నేటితో తెరపడిందన్నారు. న్యాయవాదులందరూ ఐకమత్యంగా ఉండి న్యాయ సహాయాన్ని అందించాలన్నారు. సుమారు 8 మండ లాలు10 పోలీస్ స్టేషన్లలకి సంబంధించి అనపర్తి ఆల మూరు కోర్టులకు సంబంధించి ఆపిల్స్ అన్ని ఈ కోర్టులోనే ఇకపై దాఖలు చేసుకోవచ్చని ఆమె వివరిం చారు. రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి గౌరవ జస్టిస్ ఠాకూర్ డిజిటల్ ఇనాగరేషన్ జరిపి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాకినాడ నాలుగవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎం.హరినారాయణ జిల్లా కోర్టు నిర్వహించే బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్. వి. నాగేశ్వరరావు నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, వాడ్రేవు సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ, డిఎస్ఎస్.శర్మ, సంయుక్త కార్యదర్శి చిన్నం వీరెడ్డి , కోశాధికారి జె. చక్రవర్తి, జూనియర్స్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్స్ ఆవిష్కరిస్తున్న మానవ హక్కుల వేదిక నాయకులు

ప్రజాశక్తి - అమలాపురం

మానవ హక్కుల వేదిక (హెచ్ ఆర్ ఎఫ్) రెండు తెలుగు రాష్ట్రాల మహాసభల్ని ఈ నెల 14, 15 తేదీల్లో అనంతపురములో నిర్వహించనున్నట్టు మానవ హక్కుల వేదిక ప్రతినిధులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రం, పోస్టర్లను మంగళవారం అమలాపురం స్థానిక మానవ హక్కుల వేదిక కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేడిద రాజేష్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్, ప్రధాన కార్యదర్శి నామాడి శ్రీధర్, కార్యవర్గ సభ్యులు ముత్యాల శ్రీనివాస్, ఎల్‌బిఎస్. నారాయణ, బిఎస్ పి నాయకులు ఆకుమర్తి భూషణం తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహన

ఆలమూరు: ప్రతి ఒక్కరు మానవ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ చల్లా రవికుమార్, ఎజిపి విద్యా ప్రసన్న అన్నారు. సమత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ యేసు రాజు అధ్యక్షతన మంగళవారం మండల కేంద్రంలోని సమత ప్రాంగణంలో ప్రపంచ మానవహక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ముందుగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, సమత మహిళ చైర్‌పర్సన్ పద్మ, శామ్యూల్, కెవి.రామారావు, టీచర్ సాయి బాబు, లక్ష్మణరావు, కె.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంక న్యూ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ నాగిరెడ్డి వెంకటరత్నం, మాజీ ఎంపిటిసి సభ్యుడు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు దేవి, విశ్వ లతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సమస్యను ఎన్నికల నేపథ్యంలో కొత్తపేట కూటమి ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దృష్టికి స్థానికులు తీసుకుని వెళ్లగా రోడ్డు నిర్మాణానికి ఆయన హామీ ఇచ్చారు. కూటమి గెలుపు అనంతరం స్పందించిన ఎంఎల్ఎ బండారు ఇచ్చిన హామీ మేరకు సిసి రోడ్డుకు మండల పరిషత్ నిధులు రూ. 5 లక్షలు మంజూరు చేశారని నేతలు తెలిపారు. దీంతో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్య కూటమి నేతలు కొత్తపల్లి రామకష్ణ, శిరంగుల సతీష్, గుండుమల్ల రామారావు, లంకలపల్లి ఆంజనేయులు, నాగిరెడ్డి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న నాయకులు

రాష్ట్ర స్థాయి 'కౌశల్'కు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం


ఈనెల 29 30 తేదీలలో విజయవాడలో ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి కౌశల్-2024 ప్రతిభాన్వేషణ పరీక్షకు గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలల్లో ఎనిమిదో తరగతి విద్యార్థిని సవరపు రష్మిత అర్హత సాధించింది. ఈనెల 6న జిల్లాస్థాయిలో జరిగిన కౌశల్-24 ఆన్ లైన్ పరీక్షలలో రష్మిత తన ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయింది. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో మంగళవారం రష్మి తను ఎస్ఎంసి చైర్మన్ వాలా సత్యనారాయణ, హెచ్ఎం,లంక రాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

లోక్ అదాలత్‌లో కేసుల సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - ముమ్మడివరం

కక్షిదారులు రాజీ పడదగు కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని ముమ్మిడివరం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రహంతుల్లా సూచించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో మంగళవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ లను విస్తత ప్రచారం చేయాలన్నారు. వీటిపై అడ్వకేట్స్ పోలీసులు కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, అడ్వకేట్స్ కోర్టు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్టూన్‘నిజం’



సమన్వయంతోనే సమస్యల పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి అన్నపూర్ణ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే మండల సమస్యలు షరిష్కారానికి కృషి చేయాలని ఎంపిపి కుండా అన్నపూర్ణ అన్నారు.. మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఆమె అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పలు సమస్యలను సభ్యులు అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. జలజీవన్ మిషన్ పనులు అసంపూర్తిగా చేసి వదిలేయడంతో మండలంలోని గ్రామాల శివారు ప్రాంతాలకు తాగునీరు అందడం లేదంటూ ఎంపిటిసి సభ్యులు ధ్వజమెత్తారు. మెర్లపాలెం గ్రామ సర్పంచ్ శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పనుల పేరుతో పాత వాటర్ లైన్లను తొలగించారన్నారు. నూతనంగా కొత్త లైన్లు వేసి వాటర్ సప్లయి ఇవ్వకుండా వదిలివేయడంతో శివారు ప్రాంతాలకు తాగునీరు అందడం లేదంటూ ఆర్డబ్ల్యూఎస్ ఎఇ శ్రీధర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎప్పుడు తాగునీరు అందస్తారని ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పకపోవడంతో ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట రామన్ సమాధానం ఇస్తూ ఈ సమస్యను ఉన్నతా ధికారి దృష్టి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తా మన్నారు. వెలిచేరు ఎంపిటిసి సభ్యులు వేముల వెంకన్న బాబు మాట్లాడుతూ వెలిసేరు గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు ఎటువంటి అనుమతులు లేకుండా తవ్వుతు న్నారని అధికారులు పట్టించుకోవడం లేదంటూ వారి మండిపడ్డారు. నార్కెడిమిల్లిలో తన ప్రమేయం లేకుండానే పనులు చేపడుతున్నారని సర్పంచ్ పాల నాగేశ్వరరావు అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచులు పేర్కొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆమె అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి.బంగార్రాజు, జడ్‌పిటిసి సభ్యుడు భాను సాయి బాబా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భాను, సర్పంచులు ఎంపిటిసిల పాల్గొన్నారు.

అద్దంపల్లిలో పశు వైద్యశిబిరం



అద్దంపల్లి లో పాడి రైతులకు మినరల్ మిక్చర్ పంపిణీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని అద్దంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పశుసంవర్ధక శాఖ, రాష్ట్రీయ గోకులం ఆధ్వర్యంలో ఉచిత మెగా పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 86 పశువులను పరీక్షించి రూ.30 వేలు విలువైన మందులను మినరల్ మిక్చర్ ప్యాకెట్లను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో పశువైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఒ.రామకృష్ణ మాట్లాడుతూ శీతాకాలం పశువుల్లో సోకే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. దోమలు కుట్టకుండా పశువులను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ద్రాక్షారామం పశువైద్యులు మేడిశెట్టి కృష్ణార్జున, పేకేరు పశువైద్యులు సురేష్‌బాబు, వెల్ల వైద్యులు రామచంద్రరావు, ఎర్ర పోతవరం వైద్యులు కాశీ విశ్వేశ్వరరావు, వైద్య సహాయకులు శంకరం , చైతన్య,శివ, గోపాల మిత్రలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

రాజోలు: గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసు కోవాలని మలికిపురం పశు సంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ శివకుమార్ కోరారు. మంగళవారం మలికిపురం మండలం రామరాజులంక బాడవలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకంలో భాగంగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సౌజన్యంతో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రూ.20వేల విలువైన మందులను పంపిణీ చేశారు. సుమారు 34 రైతులకు సంబధించిన 91 పశువులకు సేవలందించారు. డాక్టర్ శివకుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు, పి.సూర్యనారాయణ రాజు, కె.సునీల్ గాంధీ,రవి, ప్రేమ్, శ్రీమన్నారాయణ, ప్రసాద్,శేషు, విజయ్, సుమంత్, సుప్రియ, పాడి రైతులు పాల్గొన్నారు.



బాడవలో ఏర్పాటుచేసిన ఉచిత పశువైద్యశిబిరం

మూడు నీటి సంఘాలకు అభ్యర్థులు సిద్ధం

ప్రజాశక్తి -సఖినేటిపల్లి

మండలం రామేశ్వరంలో మంగళవారం వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈనెల 14 జరిగే నీటి సంఘం ఎన్నికలకు సఖినేటిపల్లి మండలంలోని మూడు నీటి సంఘాల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేశామని పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్ట ఉమామహేశ్వరరావు, మాజీ నెడ్ క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్, పరామ శాఖ అధ్యక్షుడు లచ్చి బాబు, మాజీ ఎంపీటీసీ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు క్రీడాపోటీల నిర్వహణ



అమలాపురంలో క్రీడాపోటీల్లో పాల్గొన్న వికలాంగులు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఎపి క్రీడా ప్రాధికార సంస్థ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పిఎస్ గిరీష ఆదేశానుసారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వికలాంగులకు క్రీడా పోటీలను మంగళవారం నిర్వహించారు.


అమలాపురం: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక హరి మనో వికాస కేంద్రం కొంకాపల్లి అమలాపురంలో వికలాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివద్ధి అధికారి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ శిక్షకులు, సిబ్బంది పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

కాట్రేనికోన : చెయ్యేరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రాంగణంలో గల భవితా సెంటర్లో ఇన్చార్జ్ హెచ్ఎం ఎం.వెంకటేశ్వరరావు అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీనారాయణ వెంకటరమణ ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చే సిన డివైఇఒ జి. సూర్యప్రకాష్ మాట్లాడారు. వికలాంగు విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా ఈ ప్రవీణ్ కుమార్, సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, సిఎంఒ ఎం.సుబ్ర హ్మణ్యం, సర్పంచ్ చెల్లి సురేష్, హై స్కూల్ ఎస్.ఎం.సి చైర్మన్ పోలిశెట్టి వెంకట రాజు, తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** స్థానిక భవిత కేంద్రంలో వికలాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఎంఇఒలు భమిడిపాటి అప్పాజీ, ఎస్‌వి.సుబ్బరాజు ముఖ్య అతిథులుగా హాజరై ఆటల పోటీలను పర్యవేక్షించారు.విజేతలకు దాతలు సమకూర్చిన బహుమతులను వారికి అందజేశారు. కార్యక్రమంలో ఎజిపి బూసి విద్యాప్రసన్న, భవిత ఉపాధ్యాయులు జి.విజయ, ఇ.సత్య కిరణ్, సిఆర్‌పిలు ఎ.జ్యోతి, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆలమూరులో బహుమతులు అందజేస్తున్న ఎంఇఒలు

గ్రాండ్ ఫినాలేకు శ్రీనివాస విద్యార్థులు



ఎంపికైన శ్రీనివాస అటానమస్ ఇంజినీరింగ్ విద్యార్థినులు

ప్రజాశక్తి - కాట్రేనికోన

చెయ్యేరు శ్రీనివాస అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ సి ఎస్ ఇ రెండవ సంవత్సరం చదువుచున్న విద్యార్థినిలు కొల్హాపూర్‌లో జరుగుతున్న దేశవ్యాప్త స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ గ్రాండ్ ఫినాలేకు ఎంపికయ్యారు. మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ (విద్యామంత్రిత్వశాఖ, పరిశోధనా విభాగము (ఇన్నోవేషన్ సెల్) సమభాగస్వామ్యము తో డిసెంబర్ 11, 12 వ తేదీల్లో తుది పోటీలు నిర్వహించనున్నారు. ఈ ఫినాలేలో పాల్గొనుటకు బిందు, సాహితి, సంధ్య, శతి, అక్షయ, అమత అర్హత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల్లో మంగళవారం జరిగిన అభినందన సభలో సభాధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ గ్రాండ్ ఫినాలే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌కు అర్హత సాధించిన శ్రీనివాసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు అభినందనీయులన్నారు. గ్రాండ్ ఫినాలే-24కు ఎంపికైన ఆరుగురు శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినిలు చివరి అంకంలో కూడా ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డివిఎన్ఎస్.వర్మ, పాలక వర్గ సభ్యులు సందీప్, కళాశాల విద్యాశాఖాధికారిణి డాక్టర్ జయలక్ష్మి, వివిధ విభాగాధి పతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాలొన్నారు.

విజేతలకు బహుమతుల అందజేత



విజేతలకు సైకిళ్లు అందజేసిన ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

ప్రజాశక్తి - కొత్తపేట

జిల్లా స్థాయిలో నిర్వహించిన రిలయన్స్ దీరూభాయ్ అంబానీ క్విజ్ పోటీల్లో విజేతలైన కొత్తపేటలో శ్రీ సిద్ధార్థ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులకు స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు చేతుల మీదుగా మంగళవారం హుమతులు అందజేశారు. మూడవ స్థానంలో నిలిచిన ఎస్.ఈశ్వర్, పి.చంద్రలకు బహుమ తులుగా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బండారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె. రామలక్ష్మి, స్కూల్ కరెస్పాండెంట్ వివి.సత్యనారాయణ, గుత్తుల పట్టాభి రామయ్య, కేతా శ్రీను, రెడ్డి శ్రీనివాస్, దండంగి రామారావు, చిట్టూరి శ్రీను, కోటా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పింఛను వెరిఫికేషన్ నిర్వహిస్తున్న అధికారులు

‘గోడి’లో పింఛను వెరిఫికేషన్

ప్రజాశక్తి - అల్లవరం

గోడి గ్రామ పంచాయతీలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ శివ శంకర ప్రసాద్ ఆధ్వర్యంలో పింఛన్ వెరిఫికేషన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఇఒపిఆర్‌డి అధికారులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు 10 బృందాలుగా ఏర్పడి గ్రామాల్లో పెన్షన్ పొడుతున్న 403 లబ్ధిదారులు ఇంటికి వెళ్లి వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బి.కృష్ణప్రసాద్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



పింఛనర్లను సన్మానిస్తున్న ఉద్యోగులు

పింఛనుదారుల సమావేశం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక ఎవి.రావు నగర్ నందలి పెన్షనర్స్ అసోసియేషను భవనం నందు మంగళవారం అధ్యక్షులు పారుపూడి కృష్ణశాస్త్రి అధ్యక్షతన అసోసియేట్ ప్రెసిడెంట్ సాయి వరప్రసాద్, ఆడిట్ విభాగ సభ్యులు బివివి సత్య నారాయణ, ఆచారి, షహీరా, ఇతర కార్యవర్గ సభ్యుల సమక్షంలో నెలవారీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ రంగారావు అతిథిగా విచ్చేసి పెన్షనర్స్ యొక్క సందేహాలను నివృత్తి చేశారు. తదనంతరం సీనియర్ పెన్షనర్స్ 80 సంవత్సరాలకు చేరిన వారిని గౌరవిస్తూ సుమారు 15 మందిని ఘనంగా సన్మానించారు. ముఖ్య వక్తల ప్రసంగాల అనంతరం వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది.

కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన ఎంపీ

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక పార్లమెంటు సభ్యులు జీఎం హరీష్ బాలయోగి, టిడిపి పార్లమెంటరీ పక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, సహచర ఎంపీలతో కలిసి మంగళవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసారు. రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధికి అందిస్తున్న సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సమయంలో ప్రత్యేకించి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రైల్వే అభివృద్ధి కోసం లేఖ అందించారు. పెండింగ్‌లో ఉన్న కోటిపల్లి - నర్సాపూర్ రైల్వే లైన్ ఒకటి అని లేఖలో మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

నేరాలు ఘోరాలు

600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మురారి గ్రామంలో మంగళవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ కెవివిడి.అర్జున్‌రావు తెలిపారు. ఈ దాడుల సందర్భంగా ఒకరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

చోరీ కేసులో నాలుగేళ్ల జైలు

ప్రజాశక్తి - గోపాలపురం

చోరీ కేసులో నేరం రుజువు కావడంతో నిందితునికి నాలుగేళ్ల జైలు, రూ.500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారని ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం వంకబోత్తప్పగూడెం గ్రామానికి చెందిన పట్టెం కిషోర్ మండలంలోని రాంపాలెం గ్రామంలో ఈ ఏడాది మే 28న ఓ ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. స్థానికులు అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈమేరకు ఎస్ఐ కె.సతీష్‌కుమార్ కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో జడ్జి జైలుశిక్ష, జరిమానా విధించారు.

కనిపించని పెద్దపులి జాడ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని బురద కోట గ్రామపంచాయతీ శివారు బాపన్నదారలో పెద్దపులి అలజడి సృష్టించి లేగ దూడపై దాడి చేసి హతమార్చిన విషయం పాఠకులకు తెలిసిందే. దీంతో బురదకోట గ్రామపం చాయతీ పరిధిలోని గిరిజన గ్రామాల ప్రజలు భయం గుప్పెట్లో ఉన్నారు. పెద్దపులి సంచారంతో ఇంటి నుంచి బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. పులిజాడ కోసం అటవీ శాఖ అధికారులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేప ట్టారు. అయితే పులిజాడ ఎక్కడ లభించడం లేదు. దారపల్లి వాటర్ పాల్ ప్రాం తంలో పులివునట్లు సమా చారం అందుకున్న అటవీ శాఖ అధికారులు అక్కడ గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఫలితం లేకుండా పోయింది. ఆయా ప్రాంతా ల్లో అటవి శాఖా అధికారులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. పశువులను, మేకలు గొర్రెలను పొలాల్లో ఉంచవద్దని అధికారులు సూచించారు.

కొనసాగుతున్న ఇంజినీరింగ్ వర్కర్స్ సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం, గొల్లప్రోలు

పెద్దాపురం మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగంలోని ఔట్‌సోర్సింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు, సంఘ నాయకులు కోణాల వెంకటరమణ, బి.వీరభద్రరావు, స్వామి, ఆకుల రామకృష్ణ, సాయి పాల్గొన్నారు. అలాగే గొల్లప్రోలు పంచాయతీ కార్యాలయం వద్ద మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కె.బాలచందు మాట్లాడారు. న్యాయమైన తమ డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించాని కోరారు. ఈ కార్యక్రమంలో తలారి తాతాజీ, పడాల సూరిబాబు, తలారి సురేష్, సిద్ధా శ్రీను, మొగిలి స్వామి పాల్గొన్నారు.

శారీరక, మానసిక వికాసానికి క్రీడలు దోహదం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయని కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. మంగళవారం మండలంలోని పి.వెంకటాపురంలో ఉన్న పిఎం కేంద్రీయ విద్యాలయంలో యాన్యు వల్ స్పోర్ట్స్ మీట్‌ను కలెక్టర్ ప్రారంభిం చారు. తొలుత జాతీయ పతాకం ఆవిష్క రణ, జాతీయగీతం అనంతరం కలెక్టర్ క్రీడా జ్యోతిని వెలిగించి విద్యార్థులకు అందించారు. అనం తరం స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచికగా కపోతాలను ఎగుర వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా ్లడుతూ క్రీడా పోటీలు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని తీసుకు వస్తాయన్నారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేయడంతో పాటు విద్యార్థు ల్లోని ఒత్తిడిని తొలగిస్తాయన్నారు. విద్యా ర్థుల చదువుతోపాటు క్రీడల్లో రాణించేం దుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) చెస్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన 10వ తరగతి విద్యార్థి సాయిగంగాధర్, కేంద్రీ య విద్యాలయం జాతీయస్థాయి షూటిం గ్ పోటీల్లో 4వ స్థానంలో నిలిచిన 9వ తరగతి విద్యార్థిని ఎ.ఆశ్రీత, కేంద్రీయ విద్యాలయం రీజినల్ పోటీల్లో మొదటి స్థానం సాధించిన హాకీ క్రీడాకారులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.సోమరాజు, పిఎం కేంద్రీయ విద్యాలయ సీనియర్ ఉపాధ్యాయులు కె.విజయ ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ కార్డుతో మెరుగైన వైద్య సేవలు : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

మెడికవర్ హాస్పిటల్స్ ప్రవేశ పెట్టిన మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డుతో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అన్నారు. మెడి కవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డును కలెక్టర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కు అని అన్నారు. మెడకవర్ హస్పిటల్స్ ప్రవేశపెట్టిన ఫ్యామిలీ కార్డు వల్ల మెరుగైన వైద్య సేవలు సామాన్యు లకు మరింత చేరువ అవుతాయన్నారు. ఆర్థిక స్థోమత గురించి చింతించకుండా కుటుంబ సంరక్షణ, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే దిశగా ఈ ఫ్యామిలీ కార్డు ఒక ముందడుగు అని తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ ఎం.శుభాకర రావు మాట్లాడుతూ విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ ఇప్పుడు మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డ్‌తో సామాన్య ప్రజలతో బంధాన్ని బలోపేతం చేయడానికి తాము సేవ చేసే ప్రతి కుటుంబానికి అత్యాధునిక పరికరాలు, సదుపా యాలతో, అనుభవజ్ఞులైన డాక్టర్లతో మెరుగైన ఆరోగ్య సంర క్షణ ప్రయోజనాలను విస్తరించడానికి తాము కృషి చేయడం జరుగుతుందన్నారు.

రెవెన్యూ సదస్సులు ప్రారంభం



కొత్తలంక రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు ఈ సదస్సుల్లో పాల్గొన్నారు.

ముమ్మిడివరం భు సమస్యలు పరిష్కరించడానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. మండలం లోని కొత్తలంక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎం వి సుబ్బలక్ష్మి అధ్యక్షతన మంగళవారం మీ భూమి - మీ హక్కు రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, ఆర్‌డిఒ కె. మాధవి, మండల ప్రత్యేక అధికారి, డిసిఒ మురళీ కష్ణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** చెయ్యేరు గ్రామంలో రెవెన్యూ సదస్సులను జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి కె.వెంకటరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.సునీల్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ జగదీష్ తదిర అధికారులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** మండలం లోని కె.జగన్నాపురం, పోతుకురు గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ నాగలక్ష్మమ్మ పాల్గొన్నారు ఆమె మాట్లాడుతూ రెండు గ్రామాలలో 18 భూ సమస్యల అర్జీలు స్వీకరించామన్నారు. కార్యక్రమంలో కె జగన్నాధపురం సర్పంచ్ మెడిశెట్టి ఉషారాణి, శ్రీనివాస్, పోతుకురు సర్పంచ్ యస్ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** రెవెన్యూ సదస్సుల ద్వారా దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి పి. గన్నవరం ఎడిఎ రామ్మోహన్రావు సూచించారు బి దొడ్డవరంలో సర్పంచ్ చెల్లిబోయిన శివరామ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలు సంబంధించి అర్జీలు స్వీకరించారు అనంతరం రెవెన్యూ సదస్సులపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ వై వి.సుబ్రహ్మణ్యాచార్యులు, ఎంపిటిసి సభ్యుడు వాసంశెట్టివెంకటరమణ, పసుపు లేటి మహాలక్ష్మీరావు, ఆర్ ఐ, విఆర్ఒలు, సానికులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** గ్రామాలలో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ టి.రాజేశ్వరరావు అన్నారు. వాడపల్లి గ్రామంలో నోడల్ అధికారి ఎ.రామారావు అధ్యక్షతన జరిగిన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం డిసి నల్లం చక్రధర రావు, రిజిస్టర్ ఎం.రత్నకుమార్, ఆర్ఐ భాను, విఆర్ఒ శ్రీనివాస్, వాడపల్లి లొల్ల సర్పంచులు పి.బాబురావు, కాయలు జగన్నాథం పాల్గొన్నారు. **ఆలమూరు:** రెవిన్యూ సంబధిత సమస్యలతో పాటు అర్హులైన లబ్దిదారులు అందరికీ సంక్షేమ పథకాలను అందజేసేందుకు ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు మండల ప్రత్యేక అధికారి కె.నాగేశ్వరరావు, తహసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు అన్నారు. పినపళ్లలో రెవెన్యూ సదస్సు సర్పంచ్ సంగిత సుభాష్, ఎంపిటిసి సభ్యుడు పెదిరెడ్డి పట్టాభిల సమక్షంలో నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి కె.నాగేశ్వరరావు, తహశీల్దార్ కె.జె.ప్రకాష్ బాబు రైతుల నుండి వారు అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐ టి.రామాయమ్మ, మండల సర్వేయర్ ప్రభావతి, కార్యదర్శి వి.వేణి తదితరులు పాల్గొన్నారు. **రాజోలు:** కూనవరం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ప్రత్యక అధికారి వి.శివ శంకర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సదస్సులో 65 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో రాజోలు తహసీల్దార్ ఎస్.ఎస్.ఎస్.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రజిని, డ్వాక్రా ఎపిఎం వర్మ తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** మండల కేంద్రమైన ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం తహశీల్దార్ విఎస్.దివాకర్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సులో వివిధ భూ సమస్యలపై 46 అర్జీలను అధికారులకు అర్జీదారులు అందజేసి సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సదస్సులో సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, వానపల్లిపాలెం సర్పంచ్ నల్లా వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి ఎం.ఎ,షంషీ, భూ రీ సర్వే డిటి సుబ్రహ్మణ్యం, ఎంఆర్ జి.లలిత, వి ఆర్ ఒలు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** టేకి సచివాలయం వద్ద నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో తహశీల్దార్ పి.చిన్నారావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిఎల్‌డిఒ కామేశ్వరరావు, డిటి జానకి రామయ్య , ఆర్ఐ అర్జమ్మ, విఆర్‌ఒలు తదితరులు, పాల్గొన్నారు. **రామచంద్రపురం:** మండలంలోని అంబిక పల్లి అగ్రహారంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో రామచంద్రపురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిల పాల్గొని ప్రసంగించారు. రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో మంగళవారం నుంచి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు కె.గంగవరంలో రెండు, రామచంద్రపురం లో ఒకటి మండపేటలో 2, కపిలేశ్వరపురం ఒకటి రాయవరం ఒకటి మొత్తం 7 చోట్ల రెవెన్యూ సదస్సులు జరిగాయని 65 ఫిర్యాదులు అందయని ఈ సందర్భంగా ఆర్‌డిఒ వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సలీం, తహశీల్దార్ ఇన్‌ఛార్జ్ మాధురి, ఇఒపిఆర్‌డి సెలెట్ రాజు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.



బి.దొడ్డవరంలో రెవెన్యూ సదస్సులపై అవగాహనా ర్యాలీ



రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న రామచంద్రపురం ఆర్‌డిఒ అఖిల

'మహాగర్జన' జయప్రదానికి పిలువు



ఎస్.యానాంలో కార్మికులతో మాలల మహాగర్జన పోస్టర్ ఆవిష్కరిస్తున్న రఘుబాబు, నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం


ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 15న గుంటూరులోని నల్లపాడులో తలపెట్టిన మాలల మహాగర్జనకు తరలివచ్చి జయప్రదంచేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో పలుచోట్ల పోస్టర్లను నాయకులు మంగళవారం ఆవిష్కరించారు.

ఉప్పలగుప్తం: రాజ్యాంగ విరుద్ధమైన ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అఖిలభారత మాల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 15న గుంటూరు నల్లపాడులో మాలల మహ గర్జన నిర్వహించనున్నారు. ఈ మహాగర్జనకు తరలిరావాలని ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు పిలుపునిచ్చారు. ఎస్.యానాం రవ్వ చమురుక్షేత్రం యాజమాన్య సంస్థ వేదాంత కంపెనీ మాల ఉద్యోగుల సమావేశం మంగళవారం ఆ గ్రామంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రఘుబాబు మాట్లాడుతూ దళితుల ఐక్యతను దెబ్బతీసేందుకు పాలక పార్టీలన్నీ వర్గీకరణ పేరుతో మాల, మాదిగలను విడదీస్తున్నాయన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న మాలల మహాగర్జనను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మాలల మహాగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో మాల మహానాడు నాయకులు పొలమూరి మోహన్‌బాబు, రేవు తిరుపతిరావు, పెట్టా మురళీకృష్ణ, పొలమూరి కాటయ్య, ముత్తా బత్తుల శ్రీను, దారా షీలా, జొన్నాడ మహాలక్ష్మి, దారా ప్రసన్న, నూకపెయ్యి సత్యనారాయణ, కాశి చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** గుంటూరులో ఈ నెల 15నిర్వహించే మాలల మహా సింహ గర్జన సభకు తరలి వచ్చి విజయవంతం చేయాలని అఖిల భారత జెఏసి మాల మహానాడు ఆధ్వర్యంలో పిలుపు నిచ్చారు. మంగళవారం టి.కొత్తపల్లి సమావేశం రేవు శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. ముందుగా పలు గ్రామాల్లో ఉన్న మాల మహానాడు నాయకులను, కార్యకర్తలను కలుసుకున్నారు.నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎస్‌సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ చేస్తున్న ఆందోళనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మాలలు భారీ బహిరంగ సభలో పాల్గొనాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో వడ్డి గౌతమ్, మట్టా గగన వీరుడు, దుక్కిపాటి సత్యనారాయణ, కాశి శోభనబాబు, రామకృష్ణ, ఎంఎకె.భీమారావు, జల్లి శ్రీను, కట్టా శ్రీను, పెయ్యల పరసరాముడు, యలమంచిలి వాసు, మోర్త వీరాఘవులు పాల్గొన్నారు. **రాజోలు:** డిసెంబర్ 15నగుంటూరు లో జరిగే మాలల మహాసభకు రాజోలు నియోజకవర్గం నుండి మాలలు వేలాదిగా తరలిరావాలని దళిత ఐక్య వేదిక కన్వీనర్ ఇసుకపట్ల రఘుబాబు పిలుపునిచ్చారు.మంగళవారం రాజోలు మండలం చింతలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మాలల ఆత్మీయ సమ్మేళనం సభ రాజోలు జేఏసీ అధ్యక్షులు మట్టా సురేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇసుకపట్ల రఘుబాబు మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేకంగా జరుగుతున్న ఎస్‌సి వర్గీకరణను రాష్ట్ర వ్యాప్తంగానున్న మాలలు వ్యతిరేకిస్తున్నారన్నారు. గుంటూర్లో జరిగే మాలల మహాసభలో మాలల సత్తా ఏమిటో తెలియచేస్తామన్నారు. కులగణన జరగకుండా వేసిన ఏకసభ్య కమిషన్ ను వ్యతిరేఖిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చింతలపల్లి గ్రామ మాల యువతకు బత్తుల మురళీకృష్ణ కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల జెఏసి అధ్యక్షులు చింతా రాజబాబు, వైస్ ఎంపిపి పొలుమూరి శ్యాంబాబు, గౌరవ అధ్యక్షులు విప్పర్తి సాయిబాబు, బొంతు మణిరాజు, చింతలపల్లి ఎస్‌సి సంఘ అధ్యక్షులు గెడ్డం సత్యనారాయణ, డొల్లా జాన్ మార్టిన్, సర్పంచులు నక్కా రామారావు, గెడ్డం తులసీ భాస్కర్, రేవు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 15న జరిగే చలో గుంటూరు మాలల సింహగర్జన సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని ముమ్మిడివరం నియోజకవర్గ మాలల జెఏసి పిలుపునిచ్చింది. నగర పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు మంగళవారం జెఏసి నాయకుడు జేమ్స్ పాల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం చలో గుంటూరు పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాలుగు మండలాల మాల మహానాడు నాయకులు, ఉద్యోగులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

'ఇంపార్టెన్స్ ఆఫ్ వాటర్' కార్యక్రమం ప్రారంభం

ప్రజాశక్తి-నల్లజర్ల

మండేలేజ్ కంపెనీ సహకా రంతో ఎఎఫ్‌పిఆర్‌ఒ సంస్థ ఆధ్వర్యంలో కోకో లైఫ్ సిడిపి ప్రాజెక్ట్‌లో భాగంగా 'ఇంపార్టెన్స్ ఆఫ్ వాటర్" (నీటి ప్రాము ఖ్యత) అనే కార్యక్రమాన్ని శ్రీ సంఘమిత్ర విద్యాలయ దూబచర్లలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం నీటి సం రక్షణ, దాని వినియోగంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా దీన్ని నిర్వమించారు. ఈ కార్యక్రమానికి ఫీల్డ్ ట్రైనర్ పోలు బోయిన వెంకటలక్ష్మి, నల్లజర్ల క్లస్టర్ నుంచి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కార్యక్ర మం ద్వారా విద్యా ర్థులకు నీటి ప్రాముఖ్యత గురించి అవ గాహన కల్పించడంలో ఒక మంచి ముం ద డుగు పడిందన్నారు. ప్రకృతిలో ఉన్న సమ స్త జీవులకు ప్రాణాధారమన్నారు. ప్ర ప్రథ మజీవిపుట్టుక నీటిలోనే జరిగిందన్నారు.



నీటి ప్రాధాన్యతపై వివరిస్తున్న వెంకటలక్ష్మి

ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో మంగళవారం పలుచోట్ల మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సులు, సమావేశాలు జరిగాయి. **రాజమహేంద్రవరం** ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సెమినార్ హాల్లో మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మానవ హక్కులపై డిబేట్ నిర్వహించారు. పలువురు విద్యార్థులు వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర మాట్లాడుతూ ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించిన రాజనీతి శాస్త్ర విభాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెపిబి ఎల్.సరోజ, సిహెచ్.రామా రావు, ఎ.రామకృష్ణ, ఎస్.రాణి, కె.కుసుమకుమారి, సత్యం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

వాడపాలెంలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - కొత్తపేట

వాడపాలెం గ్రామం సిడబ్ల్యుఎస్ గ్రౌండ్‌లో మండల పాస్టర్ల ఐక్య గ్లోరియస్ క్రిస్మస్ వేడుకలకు మంగళవారం ఎంఎల్ఎ బండారు సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శమన్నారు. అనంతరం అందరికీ ఆయన శుభాకాంక్షలు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, త్సామా బాబు, బూసి జయలక్ష్మి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

దాడులు అరికట్టాలని వినతి

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సిపిఐ రాజోలు ఏరియా కార్యదర్శి దేవా రాజేంద్రప్రసాద్ కోరారు. ఈ మేరకు మంగళవారం సఖినేటిపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ వేగుళ్లను కలిసిన సత్తిబాబు

ప్రజాశక్తి - మండపేట

రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు మండపేట టిడిపి కార్యాలయంలో అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్లకు సత్తి బాబు పుష్పగుచ్ఛం అందజేశ సత్కరించారు. అనంతరం రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులై తొలిసారి మండపేట నియోజకవర్గం నకు విచ్చేసిన సత్తిబాబును ఎంఎల్ఎ వేగుళ్ళ దుశ్శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయ బాబు, కుక్కల రామారావు, నామాల చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులకు భంగం కలిగితే ప్రతిఘటిస్తాం

ప్రజాశక్తి-గోకవరం

మానవ హక్కులకు భంగం కల్పించేలా వ్యవహరిస్తే ప్రతిఘటిస్తామని పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన ప్రభుత్వం దానికి భిన్నంగా ప్రజల ఆరోగ్యాలను పాడు చేస్తున్న కంపెనీకి అండగా ఉండటం దారుణమన్నారు బాధితులపై, బాధితుల పక్షాన న్యాయం కోసం పోరాడుతున్న వారిపై అక్రమ కేసులు బనాయించడం అన్యాయమన్నారు. ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా, ఎన్ని అక్రమ కేసులు బనాయించినా ఇథనాల్ ఫ్యాక్టరీ కాలుష్య సమస్య పరిష్కారమయ్యేవరకూ పోరాడతామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.



దాతలకు విఘ్నేశ్వర స్వామి చిత్రపటం అందజేత

నిత్యాన్నదానానికి విరాళం


ప్రజాశక్తి అయినవిల్లి

మండలంలోని అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని మంగళవారం మలికిపురం మండలం లక్కవరానికి చెందిన అదుర్తి శివాజీ వెంకటరమణ కుటుంబ సభ్యులు అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని దర్శిం చుకుని పూజలు నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదాన నిధికి రూ.10,116 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సతీష్ రాజు తెలిపారు వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటమును బహుకరించారు.

జీవ నియంత్రణ పద్ధతులతో తెగుళ్ల నివారణ

ప్రజాశక్తి- కడియం

జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా పూల మొక్కలు, నర్సరీల్లో ఆశించే చీడపీడలు తెగుళ్లను నివారించ్చొని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డివిఎస్.రాజు అన్నారు. కడియం మండలం వేమగిరిలో పూల పరిశోధన ప్రాంతీయ కేంద్రంలో మంగళవారం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో పూలసాగు ప్రాధాన్యత, పూల పంటలు నర్సరీ మొక్కలను ఆశించే తెగుళ్ళ, చీడపీడలు చేసే నష్టతీవ్రతను వాటిని నివారించే యాజమాన్య చర్యలు గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూల పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. హానికరమైన రసాయన మందులు పిచికారీని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త (నిమటాలజీ) డాక్టర్ టి.శిరీష పూల మొక్కల్లో ఆశించే నులిపురుగుల గురించి వాటిని జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా నివారించే చర్యలపై వివరించారు. శాస్త్రవేత్త డాక్టర్ మాధవన్ మాట్లాడుతూ పూల మొక్కలు వచ్చే తెగుళ్ళు, వాటి నివారణా చర్యలను వివరించారు. పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ రాంపాల్, డాక్టర్ లక్ష్మీపతి క్షేత్రస్థాయిలో నివారణ చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కడియం, ఆలమూరు, ఆత్రేయపురం రైతులు, నర్సరీ రైతులు ఉద్యాన సిబ్బంది విస్తరణ అధికారులు ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ డివిఎస్.రాజు